మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# జడ్చర్లకు బస్ డిపో మంజూరు చేయండి

- పాత బస్టాండ్‌ను పునర్‌ప్రారంభించండి
- మంత్రిని కోరిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, జులై 10 ప్రభాతవార్త:** నియోజకవర్గానికి బస్ డిపో మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి అందజేశారు. ఈమేరకు హైదరా బాద్‌లో ఎమ్మెల్యే మంత్రిని కలిసి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పాత బస్టాం డ్‌ను మూసివేయడం జరిగిందని, దీంతో విద్యార్థులు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గం నేషనల్ హైవేతోపాటు ఫార్మా కంపెనీలు ఉన్నందునా దినదినాభివృద్ధి చెందుతూ విస్తరిస్తుందని, జడ్చర్లకు బస్ డిపోను మంజూరు చేస్తే ఉయోగకరంగా ఉంటుందని వివరించారు.

**జడ్చర్లకు ఆరు సబ్ స్టేషన్లు మంజూరు:** జడ్చర్ల నియోజకవర్గానికి ఆరుసబ్ స్టేషన్లు మంజూరైనట్లు మహ బూబ్‌నగర్ ఎస్‌ఈ వెంకటరమేశ్ తెలిపారు. రాజాపూర్ మండలం రంగారెడ్డి గూడకు,బాలానగర్ మండలం నేరళ్లపల్లి, నందారం, జడ్చర్ల పరిధి లోని నసరుల్ల బాద్,జడ్చర్ల క్లబ్ రోడ్డు, మిడ్జిల్ మండలం బోయినపల్లికి ఆరు బస్ స్టేషన్లు మంజూర య్యాయి. గతంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సబ్ స్టేషన్ల మంజూరు చేయాలని కోరుతూ ప్రభు త్వానికి లేఖ రాశారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత టీజీఎస్‌ఎ డీసీఎల్ నుంచి మంజూరుకు సంబంధించి ఆర్డర్ కాపీలు అందినట్లు ఎస్‌ఐ తెలిపారు. జడ్చర్లకు ఆర్ సబ్ స్టేషన్లు మంజూరు కావడంతో విద్యుత్ కొరత సమస్య తీరునున్నది. అయితే పలు చోట్ల అధిక లోడ్ కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడేదని ఇప్పుడు ఆ సమస్య తీరనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ

## ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నిధుల మంజూరు



వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జులై10 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి మండల పరిధిలోని చెరువు ముందరి తండా నుంచి పెద్ద తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు రూ.2.40 కోట్లు,పెబ్బేరు మండలపరిధిలోని కంచిరావుపల్లి గ్రామం నుంచి కంచిరావుపల్లి తండావరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లు,ఖిల్లా ఘణపురం మండల పరిధిలోని కర్నే తండా నుంచి మేది బావి తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, వనపర్తి మండలం పిడబ్ల్యూ రోడ్డు నుంచి చినగుంటపల్లి తండా వరకుబీటీ రోడ్డునిర్మాణానికి రూ.1.37 కోట్లు మంజూరయ్యాయి.ఈ పనులకు సంబంధించి త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని. గత ప్రభుత్వంలో రోడ్ల మంజూరికీ ఎన్ని ప్రయత్నాలుచేసినా నిధులు వాడుకున్నారే తప్ప రోడ్లు మంజూరు చేయలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిధులను కేటాయించి రోడ్లను మంజూరు చేయించినందుకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అప్రెంటీస్ మేళాకు సన్నద్ధం కావాలి

◆డీఐఈఓ శ్రీధర్ సుమన్ ◆ఒకేషనల్ సిబ్బందికి సన్నాహక సమావేశం



మాట్లాడుతున్న డిఐఈఓ శ్రీధర్ సుమన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 10 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఇంటర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం అప్రెంటీస్ మేళా సన్నాహక సమావేశం నిర్వ హించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు, ఒకేషనల్ విభాగం వారి ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కళాశాలల ఒకేషనల్ సిబ్బంది, ప్రిన్సిపాళ్లు, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ ఒకేషనల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులు వివిధ పరిశ్రమలు, ఆసుపత్రులు, సంస్థల ఉద్యోగాల్లో చేరడానికి ఇదొక మంచి అవకాశం అన్నారు.ఈ అప్రెంటీస్ మేళాను ప్రతి ఒక్క ఒకేషనల్ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, కళాశాలల ప్రిన్సిపాళ్లు,అధ్యాపకులు తగు సర్వేలు నిర్వహించి ఎక్కువ మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలుపెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఒకేషనల్ లెక్చరర్లు బోధనతో పాటు ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఒకేషనల్‌జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గోపాల్, సీనియర్ లెక్చరర్‌నందూరి శ్రీనివాస్, అప్రెంటీస్ మేళాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు సుదర్శన్,రాధ ప్రిన్సిపాళ్లు,అధ్యాపకులు,కార్యాలయ సిబ్బంది సాదిక్, అలీ పాల్గొన్నారు.

# గద్వాల వైద్య కళాశాల ప్రారంభానికి ఎంపి డీకే అరుణ ఎంసీఐ అనుమతి తీసుకురావాలి

◆ కాంగ్రెస్ నాయకులు డిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**గద్వాల ప్రతినిధి జులై 10 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ గద్వాల వైద్య కళాశాల ప్రారంభానికి ఎంసిఐ అనుమతి తీసుకుని రావాలని గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం డిమాండు చేశారు. వైద్య కళాశాలపై మాట్లాడిన ఎంపీ డీకే అరుణ నీతి అయోగ్ గురించి ఎందుకు మాట్లాడలేదన్నారు. మహబూబ్‌నగర్ కు ఎంపీగా ఎన్నికైన డీకే అరుణ పత్రికా ముఖంగా గద్వాలలో వైద్య కళాశాలకు ఎంసీఐ అనుమతి కొరకు ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని, సీఎం పై ఒత్తిడి తేవాలన్నారు. 2019 లో సీనియర్ సిటిజన్ ఫోరం కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలో గద్వాల రైల్వే స్టేషన్‌లో 120 ఎకరాల స్థలంలో ఒక మెడికల్ కాలేజీ, హస్పిటల్, ఈఎస్‌ఐ సౌకర్యాలతో కూడిన అంశాలు తెలపడం జరిగిందన్నారు. నీతి అయోగ్ వారు సాధ్యా, సాధ్యాలను పంపమని కోరగా, అట్టి విషయం బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యాక్షురాలు అయినా డీకే అరుణ దృష్టికి తీసుకుని పోయిన కూడా నేటి వరకు ఆమె చేసినటువంటి ప్రయత్నం ఏమైనా ఉంటే శ్వేతా పత్రంగా పత్రికా ప్రకటనలో వెల్లడిస్తూ గద్వాల తీసుకుని పోయిన కూడా నేటి వరకు ఆయన ఎటువంటి ప్రయత్నం చేయలేదు. ఇప్పటికైనా నీతి అయోగ్ వారు పంపించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ జిల్లా అభివృద్ధికి నడిగడ్డ అభివృద్ధికి సహకరిస్తామని ఆశిస్తున్నాము. అదే విధంగా మెడికల్ కాలేజ్ తో పాటు అభివృద్ధి దోహం చేసే చేనేత హబ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పర్యాటక కేంద్ర అభివృద్ధి నిరుద్యోగ ఉపాధి కేంద్రాలు తదితర ముఖ్యమైన అంశాలు నీతి అయోగ్ వారు కోరారు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు మోహన్ రావు, రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎస్పీ అచ్చన్న గౌడ్, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మల్దకల్ బిజ్వారం మెకానిక్ గోవిందు, గద్వాల్ ఆంజనేయులు, చెనుగోనిపల్లి రమేశ్ గౌడ్, పూడూర్ బ్రహ్మయ్య, బుచ్చన్న, కృష్ణమూర్తి, శ్రీనివాస్ గౌడ్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# రవితేజగౌడ్‌కు రిమాండ్

**జడ్చర్ల, జులై10 ప్రభాతవార్త:** జడ్చర్ల పెద్దగుట్టపై రంగనాయకస్వామి గుడి ఆవరణలో గుండాన్ని తవ్వి మట్టితో పూడ్చిన పాత బజారుకు చెందిన రవితేజగౌడ్‌పై ఇప్పటికే కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం కోర్టులో హాజరు పరచగా అతనికి రిమాండ్ విధించినట్లు సిఐ ఆదిరెడ్డి తెలిపారు. అధికారులకు ఎలాంటి సమాచారం అందించకుండా గుండాన్ని పూడ్చి వేయడంతో జడ్చర్ల పట్టణవాసులు, హిందూ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించిన సంగతి తెలిసిందే.



50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పూజలు చేస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

# నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ చెలగాటం

- రాజకీయ లబ్ధి కోసమే డీఎస్సీపై రగడ
- విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి
- కేఎల్ఐ డి-82 పనులు పూర్తి చేస్తాం
- ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు స్థలాల అన్వేషణ
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జూలై10, ప్రభాతవార్త:** రాజకీయ లబ్ధి, పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. డీఎస్సీని వాయిదా వేయాలంటూ నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనల వెనుక విపక్షాల రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 30వేల ఉద్యోగాల భర్తీ చేపట్టిందని, పారదర్శకతను ప్రాధాన్యతనిచ్చి ఎలాంటి సిఫారసులను లెక్క చేయకుండా ఉద్యోగ ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతలు కల్పించిందని ఆయన కొనియాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నాగర్‌కర్నూల్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌తో కలిసి బుధవారం స్థానిక విలేకరులతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాటాడారు. రాజకీయ దురుద్దేశంతోనే గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3తో పాటు డీఎస్సీ పరీక్షలపై బీఆర్ఎస్ పార్టీ రాద్ధాంతం చేస్తూ ఆందోళనలకు ఊతమిస్తున్నాయన్నారు.విపక్షాల మోసాలను ప్రతిఘటించి నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఆత్మవిశ్వాసంతో సన్నద్ధమై భవిష్యత్తు కళలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని ఘాటుగా అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై ప్రశంసలు కురిపిస్తూ రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతుందని కొనియాడారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్య మిస్తూ రాష్ట్రంలో విద్య వైద్య రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున రెసిడెన్షియల్ కాంప్లేక్స్, ఐటీఐలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, పాలిటెక్నిక్ సంస్థలను ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూపకల్పనలు చేస్తుందన్నారు. అంతేకాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఇనిస్టూషన్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటీ) సంస్థనునెలకొల్పేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీని ఆగస్టులోపు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. అలాగే పంటపెట్టుబడి సహాయం దుర్వినియోగం చేయకుండా అర్హులైన రైతులకు సహాయం అందించేందుకుగాను ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని, అందుకు మంత్రులు,అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన కమిటీ కార్యాచరణలో నిమగ్నమయ్యాయన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని, ముఖ్యంగా విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసి పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా ఉండేలా కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని,అందుకుగాను అవసరమైనస్థల సేకరణ కోసం నియోజక వర్గంలోని పలు మండలాల్లో అన్వేషణ జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్గమళ్ళ జగన్, వస్పుల మానయ్య, ఎంఎ ఖలీల్, నిట్టనారాయణ, వస్పుల జంగయ్య, వస్పుల శ్రీశైలం, మెకానిక్‌బాబా, అప్పంశ్రీను, గాజుల శ్రీను, ఎగిరిశెట్టి సత్యం, కృష్ణానాయక్,అవ్వారిశివలింగం,విజయ్‌రాథోడ్, ఖాదర్‌ఖాద్రి, తదితరులు ఉన్నారు.

**17.50 కోట్లతో ఆసుపత్రి భవనం:** ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని రూ.17.50కోట్లతో నూతన భవనం నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. పిహెచ్‌సీ స్థాయిలో ఉన్న ఆసుపత్రిని జాతీయ వైద్య విధాన పరిషత్‌లో విలీనం చేసి 50పడకల ఆసుపత్రిగా స్థాయి పెంపు చేపట్టామని వివరించారు. 50పడకల ఆసుపత్రి ఏర్పాటుతో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలతోపాటు సమీప మండలాలకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం 50పడకలకు అనుగుణంగా నిర్మిస్తున్న భవనాన్ని భవిష్యత్తు దృష్ట్యా మరింత పెంచుకునేందుకు అందుకనుగుణంగా ప్రాథమిక స్థాయిలో బలోపేతంగా నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. ఈమేరకు బుధవారం స్థానిక చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ గంపవెంకటేశ్‌గుప్త, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, సోనజయరాం, రాధమ్మవెంకటయ్య, దుడ్డుకృష్ణ,మేడిశెట్టి శ్రీధర్, చెన్నకేశవులు, తల్లోజు విజయ్‌కృష్ణ, కృష్ణ, దివ్యశ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు రవిందర్,డిప్యూటీ డీఎంహెచ్ఓ గీత, డీసీహెచ్ రాజు, స్థానిక వైద్యులు నాగరాజు, పరీక్షిత్, జయశ్రీ, అర్చన, హెచ్‌ఈఓ తిరుపతిరెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై10 ప్రభాతవార్త:** వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన రాష్ట్ర మలేరియా, ఫైలేరియా అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై కంట్రోల్‌రూం ఏర్పాటు, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైన సీజనల్ వ్యాధులు సోకితే 9866756825 నెంబరుకు సమాచారమందించాలన్నారు. సాధారణంగా వర్షకాలంలో మలేరియా, చికెన్‌గున్యా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలేందుకుఆస్కారంఉన్నందున ముందస్తుజాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమాచారం కంట్రోల్ రూంకు అందిన వెంటనే యుద్ధ ప్రతిపాదికన వైద్య బృందాలు స్పందించి చర్యలు తీసుకునేలా సన్నద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూం సేవలనుప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల భారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాల న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మిగతా అన్ని శాఖలతో సమన్వయం ఏర్పర్చాలని, ముఖ్యంగా పంచాయతీరాజ్,రూరల్ వాటర్ సప్లై, మహిళా శిశుసంక్షేమ శాఖ,ఫిషరీస్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, విద్యాశాఖ డీఆర్డీఏ, మున్సిపల్, పబ్లిక్ రిలేషన్ లాంటి శాఖలతో కోఆర్డినేషన్ కలిగి జిల్లాలో సీజనల్ వ్యాధులు ముఖ్యంగా మలేరియా,డెంగి,చికెన్‌గున్యలాంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలందరికి విస్తృతంగా గ్రామ స్థాయి నుంచి అవగాహన కల్పించాలని సూచించారు. సమావే శంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్, డీఐఓడీఆర్‌డీఓ, డిడబ్ల్యూఓ విద్యాశాఖ అధికారి, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



కలెక్టర్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యాలయాన్ని అకస్మికంగా నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించారు. ప్రజల నుంచి సేకరిస్తున్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల నుంచి ధరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులకు పథకం లబ్ది చేకూరని వారి కోసం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో లబ్దిదారుల నుంచి గృహజ్యోతి (200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్), 500 గ్యాస్ కనెక్షన్ పథకం కోసం అవసరమైన సరైన ధృవపత్రాలతో పాటు ఇంతకు ముందు ధరఖాస్తు చేసుకున్న రశీదులు పరిశీలించి లబ్దిదారులకు ప్రభుత్వం అందించే లబ్ది చేకూరేలా అవకాశాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మున్సిపల్ చైర్మన్, కమిషనర్లు, కౌన్సిలర్లతో కలిసి సమావేశం నిర్వహించి మున్సిపల్ కార్యాలయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొలిసారి మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన కలెక్టర్‌ను మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ నరేష్‌బాబులు శాలువాలతో సత్కరించారు.

# వనపర్తిలో రైతు భరోసా కార్యక్రమం

- జులై 12న కేబినెట్ సబ్ కమిటీ సమావేశం
- పాల్గొన్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- హెలిప్యాడ్‌ను స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్, ఉన్నతాధికారులు

**వనపర్తి ప్రతినిధి జులై 10 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో కేబినెట్ సబ్ కమిటీ ద్వారా జరిగే రైతు భరోసా కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. జులై 12 శుక్రవారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ వనపర్తి జిల్లాలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన దాదాపు 250 మంది రైతులతో రైతు భరోసా పథకం పై అభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐ.టి.కమ్యూనికేషన్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ,రాష్ట్ర అబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు, వ్యవసాయ ఉన్నతాధికారులు తదితరులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ తో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయటంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు కమిటీ సభ్యులు, మంత్రులు, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, కలెక్టర్లతో పాటు, అధికారులు, ఉమ్మడి జిల్లా నుండి రైతులు పాల్గొనే రైతు భరోసా కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా అధికారులు, ఉమ్మడి జిల్లా నుండి రైతులు పాల్గొనే రైతు భరోసా కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ ను పరిశీలించిన కలెక్టర్ వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశానికి అనువైన ప్రదేశం, రైతులకు కూర్చోడానికి అవసరమైన ఏర్పాట్లు, తాగు నీరు మధ్యాహ్న భోజనాలు, ఇతర సౌకర్యాలు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. నాణ్యమైన సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని డి.పి.ఆర్.ఒ ను ఆదేశించారు. సమావేశం స్థలం విషయంలో రేపటి లోగా ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలిపారు.





రైతు భరోసా కార్యక్రమానికి ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

# వారంలోపు ధరణి సమస్యలు పరిష్కరించాలి

**నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశం**

**నారాయణపేట ఆర్డీఓ కార్యాలయం పాఠశాలల ఆకస్మిక తనిఖీ**

**విద్యార్థులతో మమేకమైన కలెక్టర్**



ఆర్డీఓ కార్యాలయంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 10 ప్రభాతవార్త:** వారంలోపు ధరణి పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించాలని కలెక్టర్ సితా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం ఆమె నారాయణపేట ఆర్డీఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి దరఖాస్తులకు సంబంధించి పూర్తి వివరాలు ఆరా తీశారు. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి ఎప్పటివరకు పూర్తి చేస్తారు, స్క్రూటినీ విధానం ఎలా కొనసాగుతుందని అడిగి తెలుసుకున్నారు.

**ఇష్టపడి చదవాలి :** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు దక్కుతాయని కలెక్టర్ చిట్టపట్నాయక్ తెలిపారు నారాయణపేట మండలంలోని జాజాపూర్ పాఠశాల అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మమేకమయ్యారు.ఉపాధ్యాయురాలుగా మారిపాఠాలు బోధించి విద్యార్థుల నుంచి ప్రశ్నలకు జవాబులు రాబట్టారు. పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు.

# చెంచు మహిళలకు అండగా ఉంటాం!

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





చెంచుగూడెంలో గిరిజనులతో మాట్లాడుతున్న కమిషన్ చైర్మన్

**కొల్లాపూర్, జులై 10 ప్రభాతవార్త:** కొల్లాపూర్ మండల పరిధిలోని మొల చింతలపల్లి గ్రామంలోని చెంచు కుటుంబాలకు, చెంచు మహిళా ఈశ్వరమ్మను అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో చెంచుగూడెంలో ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటించి కాట్రాజు ఈశ్వరమ్మను పరామర్శించి ఆమెపై జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈశ్వరమ్మ నూతన గృహ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశ్వరమ్మపై దాడిచేసిన దుండగులనుకఠినంగాశిక్షిస్తామని చెంచు కుటుంబాలకు ఆధార్‌కార్డు,ఇల్లు, భూ పంపిణీకి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, బండి శివ అనే వ్యక్తి నుంచి తనకు ప్రాణహాని ఉందని ఈశ్వరమ్మ చెప్పడంతో జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీతో మాట్లాడి మీకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. చెంచు కుటుంబాలకు విద్య, వైద్యం తదితర సదుపాయాలు కల్పించేలా అధికారులకు ఆదేశించారు.చెంచు గూడెంలో చెంచులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, వారికి రక్షణ కల్పిస్తామని అన్నారు. తెలంగాణా గిరిజన సంఘము, ఆదివాసీ చెంచు సంఘము ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు చెంచు కుటుంబాలకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాలని, ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, ఆధార్ కార్డులు, విద్య, వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు. కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించి అన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాల చెంచు కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐటిడిఎ అధికారులు, ఆర్డీఓ నాగరాజు, తహసిల్దార్ శ్రీకాంత్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, సిఐ మహేష్, చెంచు కుటుంబాలు పాల్గొన్నారు.

## పాఠశాల పక్కన ఉన్న పెంటదిబ్బలను తొలగించాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**వీపనగండ్ల జులై 10 ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోనీ ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల చుట్టుపక్కల ఉన్న పెంటదిబ్బలను తొలగించి ఆ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ అధికారులను డిమాండ్ చేశారు. ఆయన బుధవారం నాడు ఆ పాఠశాల పరిసరాలలో ఉన్న చెత్త చెదారము చూసి పరిశీలించారు.



విద్యార్థులు చిన్న పిల్లలు పాఠశాలకు చదువుకోవడానికి పోతారని పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల రావడం జరుగుతుందని ఆయన అన్నారు. అయితే సర్పంచ్ లేకపోవడం వల్ల గ్రామపంచాయతీలో పట్టించుకునే అధికారులు లేరని స్పెషల్ ఆఫీసర్ ఉన్నా కనీసం వీటి వైపు కన్నెత్తి చూడడం లేదని ఆయన వివర్శించారు. అధికారులు చొరవ తీసుకొని తక్షణమే వాటిని తొలగించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను కోరారు.

## ప్రపంచం మత్స్య సంపదపై ఆధారపడి ఉంది

**బిజినేపల్లి,జులై 10 ప్రభాతవార్త :** ప్రపంచం జీవరాశికి ఆహారాన్ని సమకూర్చే ప్రధాన సంపదల్లో మత్స్య సంపద ఒకటని రాష్ట్ర నాయకులు చంది వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో బుధవారం జాతీయ మత్స్య కార్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. వెంటక్‌స్వామి మాట్లాడుతూ ప్రాచీనకాలం నుంచి ఆధునికయుగం వరకు చేపలవేట మనకు ప్రధాన వనరుగానే ఉందన్నారు.



మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అల్లోజీ మాట్లాడుతూ అప్పటి నుంచి ఇప్పటివరకు మత్స్య ప్రాధాన్యత దక్కకపోవడానికి కారణంగా అందులో ఉన్న పౌష్టికతేనని చెప్పారు. అందుకే ప్రాచీన కాలం నుంచి ఇప్పటివరకు ప్రపంచమంతా మత్స్య సంపదపై ఆధారపడుతూ ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే సహకార సంఘాలకు ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టాలని కోరారు. మత్స్య కార్మికుల సమస్యలు హక్కులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మస్కూరి బంగారయ్య, సొప్పరి బాలస్వామి, మిద్దె యాదయ్య, ఈర్ల శ్రీకాంత్, కంపిల్ల కేశవులు, జాజాల ఆంజనేయులు, పర్వతాలు, చిరంజీవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బదిలిపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఇటిక్యాల జులై 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉదండాపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులైన వెంకటేశ్వర్ రెడ్డి , ప్రభాకర్ , శ్రీహరి, జాన్ మైకేల్ ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్లు బదిలీలలో భాగంగా జిల్లాలో ఆయా పాఠశాలలకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ నాగేశ్వరమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించారు. సందర్భంగా పాఠశాలలో కొన్ని సంవత్సరాల పాటు ఉపాధ్యాయులుగా పనిచేసి విద్యార్థులకు మంచి విద్యను అందించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలి..!!

### -జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ చైర్మన్ మనెమోని సత్యనారాయణ

**భూత్పూర్,జులై 10,ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ అన్నారు. బుధవారం జాతీయ మత్స్యకారుల దినోత్సవం సంద ర్భంగా ఆయన ఖప్రభాతవార్తగ ప్రతినిధితో మాట్లాడుతూ గత ప్రభుత్వం మత్స్యకారులకు సంక్షేమంలో పెద్దపీఠ వేశాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర జనాభా అధిక జనాభా ఉన్న మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. జిల్లాలో సగానికి పైగా జనాభా బీసీ ముదిరాజులు,ముత్తరాశిలు,మత్స్యకారులు చేపల వృత్తిపై జీవనాధారం కల్గి జీవిస్తున్నారని,వీరి సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు పడాలని మనెమోని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## నవోదయ విద్యాలయానికి నూతన తోరణం

### పూర్వ విద్యార్థుల ఔదార్యం

**బిజినపల్లి,జులై 10 ప్రభాతవార్త :** వట్టెం జవహర్ నవోదయ పూర్వ విద్యార్థుల ఔదార్యంతో నవోదయ విద్యాలయానికి నూతన తోరణం ఆకర్షణగా నిలిచింది. నవోదయ విద్యాలయంలో మొదటి బ్యాచ్ విద్యార్థులు విద్యాలయ ప్రధాన ద్వారం సెక్యూరిటీ రూములను పూర్వ విద్యార్థి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయించారు. ముఖద్వారాన్ని పూర్వ విద్యార్థులు ప్రిన్సిపల్ పి. భాస్కర్‌కుమార్ సందడి నరెందర్‌రెడ్డి, భాస్కరాచారి, వెంకటరెడ్డి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రారంభించారు.



కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు రంజిత్, డా.రాధిక, డా. జ్యోతి, గోవర్ధన్, శ్రీహరి, సతీష్, వివిధ ప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. విదేశాల్లో స్థిరపడ్డ విజయశాంతి ప్రవీణ్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నవోదయ ప్రధాన ముఖద్వారాన్ని నిర్మించిన శ్రీనివాస్‌కుమార్‌లను సత్కరించారు. పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో తిరిగి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమృత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి తిరుపతిరెడ్డి, పిఏసిఎస్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, పూర్వ విద్యార్థుల సేవలను అభినందించారు. కార్యక్రమంలో భాస్కరాచారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు స్వచ్ఛత కార్యక్రమం

### పియూ ఎన్ఎస్ఎస్ 200ల మంది వాలంటీర్లతో నిర్వహిస్తాం

### పియు ఎన్ఎస్ఎస్ సెల్ కో ఆర్డినేటర్ కె.ప్రవీణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 10 ప్రభాతవార్త :** స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ 2024,2025లో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుంచి పాలమూరు యూనివర్సిటీకి మాత్రమే స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని ఎన్ఎస్ఎస్ సెల్ కో ఆర్డినేటర్ డా.కె.ప్రవీణ తెలిపారు. ఈ సందర్భం గా ప్రోగ్రాం అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి, మహబూబ్‌నగర్‌లో గల బస్టాండ్, రైల్వేస్టేషన్, జూనియర్ కళాశాల, ఆసుపత్రిలో రద్దీ గల ప్రాంతాలలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని, ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌ను తీసుకుని రావాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు స్వచ్ఛత కార్యక్రమంపై అవగాహన కల్పించాలని కోరారు. పర్యావరణ పరిశుభ్రత కాపాడాల్సిన బాధ్యత అందరిదని, ప్లాస్టిక్, చెత్త తదితర వ్యర్థ పదార్థాలను పబ్లిక్ ప్లేసెస్‌లో వేయకుండా చెత్త కుండీలను ఉపయోగిచుకోవాలనే తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.ఇంకా కార్యక్రమానికి 200ల మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌ను తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. రవికుమార్, డా. వెంకటరాఘవేందర్, డా. శివకుమార్‌సింగ్, డా. ఈశ్వర్‌కుమార్, జ్ఞానేశ్వర్ అండ్ గాలన్న పాల్గొన్నారు.

### కనీస వేతనాలు అమలు చేయాలి నాలుగు లేబర్ కోడ్‌లను

## రద్దు చేయాలని సీఐటీయూ ధర్నా

**అమరచింత జులై 10 ప్రభాతవార్త :** వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అమరచింత మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్. రమేష్, ఎ. బుచ్చన్న,ఎం.ప్రభాకర్,ఎం.నాగేంద్రమ్మ,ఎస్.శాంతమ్మ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత సంస్కరణలు, ప్రైవేటికరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ముందుకు పోతుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నది. ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరినామాను భారీగా తగ్గించింది. కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకుని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయడానికి జులై 10న దేశ్యాప్తంగా కోరికల దినం పాటించడం జరుగుతుంది అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోరింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులందరికీ కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దు చేసి పారితోషికాలు కాకుండా కనీస వేతనాలు నిర్ణయించాలని, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం, ఐకెపి విఓఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ వివిధ స్కీంలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలనీ. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్,ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోలుగా గుర్తించాలని మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మీసేవ ఉద్యోగులకు జీఓ నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలి. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స్ అందరినీ అర్హతలను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలి. ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేయాలి, హిట్, రన్ చట్టాన్ని రద్దు చేయాలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మంజుల, బాలేశ్వరమ్మ, సుజాత, జయరాణి, ప్రేమ్ కుమార్, హరికృష్ణ, కాకి శ్రీను, కె వెంకటేష్, మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు అంగన్వాడి, మున్సిపల్, గ్రామపంచాయతీ, హమాలీ, మున్సిపల్, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.




అమరచింత మండల
తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా

## కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

**కొత్తకోట జులై 10 ప్రభాతవార్త :** జులై 10న కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో కొత్తకోట ప్రభుత్వ హైస్కూల్ నుండి అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మున్సిపల్ కార్మికులు ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. అనంతరం రెవెన్యూ అధికారికి డిమాండ్స్ కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ కార్మికులకు అందరికీ కనీస వేతనము నెలకు 26,000 అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమాన పనికి సమానం వేతనం ఉద్యోగ భద్రత పర్మినెంట్ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లందరిని కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేయగా కేంద్ర బిజెపి ప్రభుత్వము నోరు మెదపడం లేదని ఇది అన్యాయమని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి ఆరు నెలలు గడుస్తున్న కార్మికులకు ఇచ్చిన హామీలను ఊసే ఎత్తడం లేదని ఆయన పెర్కొన్నారు. జీఓ నంబర్ 10 ని రద్దు చేయాలని అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ ను రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని వారి వేతనంలో సగం పెన్షన్ కల్పించాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని టీచర్లను మూడవ తరగతి హెల్పర్లను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26,000 నిర్ణయించి ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించి ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యము 45వ ఐఎల్‌సి సిఫారసుల ప్రకారంగా ఆశలను కార్మికులుగా గుర్తించాలని ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, మండల అధ్యక్షురాలు వనజ కుమారి, సువర్ణ, అలివేల, నిర్మల, ప్రసన్న, రేవతి, ప్రేమలత, దీనమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు జె.భాగ్య, మండల అధ్యక్షురాలు మంజుల, మాధవి, రజిత, గోవిందమ్మ, షకీరా బేగం, అనిత, రేణుక, శ్వేత, మన్నెమ్మ, సుశీలమ్మ, దివ్య తదితరులు పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న అంగన్వాడీ , ఆశ కార్యకర్తలు

## వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

### ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి భరత్ ప్రసాద్

**వనపర్తి టౌన్ జులై 10 ప్రభాతవార్త :** వనపర్తి లక్ష్మి కృష్ణ గార్డెన్లో బిజెపి ముఖ్య నాయకుల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ పోతుగంటి రాములు అభ్యర్థి భరత్ ప్రసాద్ పాల్గొన్నారు. ఎంపీ ఎలక్షన్లో వనపర్తిలో 2000 మెజార్టీ ఇచ్చినందుకు వనపర్తి పట్టణ అధ్యక్షుడికి బచ్చు రాముకు పోతుగంటి భరత ప్రసాద్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. దేశ ప్రధానినరేంద్ర మోడీ బిజెపి మీద నమ్మకంపై ప్రజల పైన సంక్షేమ పథకాలను అందించినందుకు మనకు ప్రజలకు చాలా దగ్గరగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు వచ్చే మున్సిపాలి ఎలక్షన్ లో బిజెపి వైపు కొందరు కౌన్సిలర్లు ప్రజలు మొగ్గు చూపుతున్నారని వనపర్తి అసెంబ్లీ లో అరవై మూడు వేల ఓట్లు వేసి నారు రాబోయే కాలంలో వనపర్తి చైర్మన్ కౌన్సిల్ సర్పంచుల ఎలక్షన్లు వస్తున్నాయి. కాబట్టి దగ్గర్లో ఉన్నాయి ప్రతి ఒక్కరు ప్రతి వార్డులో ఇదే విధంగా కష్టపడితే వనపర్తి లోని మున్సిపల్ చైర్మన్ గాసీటు జెండా ఎగరవేస్తుందని భరత్‌ప్ర సాద్ తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి బిజెపి ఇన్చార్జిగా అశోక్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం పురుషోత్తం రెడ్డి, సుమిత్రమ్మ, బాశెట్టి శీను, శ్రీనివాస్ గౌడ్, రామన్ గౌడ్, పెద్దిరాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



బచ్చు రామును శాలువతో సన్మానిస్తున్న పోతుగంటి భరత్

## అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కు కృతజ్ఞతలు

**ఇటిక్యాల జులై 10 ప్రభాతవార్త:** ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆర్టీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి మాజీ ఎంపిపి కొంకల నాగేశ్వర్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి సుగుణమ్మ, మూగన్న, జైపాల్‌రెడ్డి, పచ్చర్ల కుమార్ నాగేష్, రాజకుమార్, ఓబులేష్ రాజు, తదితరులు కలిసి ఆయనను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవనంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు జిల్లా అధికారులు జిల్లా ఎంపీలు ఎమ్మెల్యేలతో ఉమ్మడి జిల్లా అభివృద్ధి పై ముఖ్యమంత్రి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అల్లంపూర్ నియోజకవర్గంలోని తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద 3 రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా మల్లమ్మ కుంట రిజర్వాయర్ రెండవ దశ పనులను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని అందుకు నిధులు మంజూరు చేయాలని ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సీఎం దృష్టికి తీసుకుపోయారు. అలాగే ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు పెండింగు పనులకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని సీఎం ను కోరారు. అందుకు మల్లమ్మకుంట రిజర్వాయర్ రెండవ దశ పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. అందులో భాగంగా ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూరు మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను వడ్డేపల్లి, రాజోలి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన
అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి: సిఐటియు డిమాండ్

**వీపనగండ్ల జులై 10 ప్రభాతవార్త :** అంగన్వాడి ఆశా వర్కర్ల తోపాటు మిగతా కార్మిక లోకానికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నాడు తహశీల్దార్ వరలక్ష్మికి వివిధ డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని ఆశ అంగన్వాడి వర్కర్లు అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడి మండల అధ్యక్షురాలు సుగుణ భాయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మికులకు వేతనాలు పెంచడంలేదని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. జులై 10,20,24రోజు కార్మిక కోరికల దినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రధానంగా బిజెపి తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ విధానాన్ని రద్దుచేయాలని అదేవిధంగా ప్రభుత్వసంస్థలను ప్రైవేటు ప్రైవేటికరణ ఆపాలని నేషనల్ అంగన్వాడి ఆశా వర్కర్లకు, మధ్యాహ్న భోజన ఐకెపిఓఏ లకు ఆరోగ్య రంగాలతో పాటు పెన్షన్ స్కీమ్ ను ఇవ్వాలని కార్మికులుగా గుర్తించి వారికి వేతనాలు పెంచాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి కోరారు. అంగన్వాడీలకు ఆశ వర్కర్లకు వివిధ పనులను ప్రభుత్వం అప్పజెప్పడంతోపాటు పని భారాన్ని పెంచుతుందని ఆమె అన్నారు. పనివారానికి తగిన వేతనం ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు కమల, సువర్ణ, ఎల్లమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.



తహశీల్దార్ వరలక్ష్మికి వినతి అందజేస్తున్న ఆశ అంగన్వాడి కార్మికులు

## మేఘాన్న అభయహస్తం ద్వారా ఆర్థిక సహాయం

**రేవల్లి జులై 10 ప్రభాతవార్త :** రేవల్లి మండలం మండల కేంద్రంలో బైని (65) ఉమ్మడి ఎల్లమ్మ, ఆరోగ్యం బాగలేక చనిపోవడం జరిగింది. రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు వారు ఉమ్మడి మండలా ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డి ఈ విషయాన్ని ఇద్దరు కలిసి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన టప్ప బంగారమ్మ, ఉమ్మడి ఎల్లమ్మ ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, సురేష్, దేవయ్య, సుధాకర్, ఆంజనేయులు, రాములు, సుల్తాన్, బాలయ్య, మల్లేష్, కృష్ణయ్య, స్వామి సుబ్బయ్య, రాములు, చిన్నయ్య, జింకల శీను, బాలస్వామి, దేవయ్య పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు
వాడల పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు

### రోడ్డు ప్రమాదంలో యువకుడికి

## తీవ్ర గాయాలు బిజెపి నేత ఔదార్యం

**ఆత్మకూర్ జులై 10 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని తిప్పడం పల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మొగులన్న బుధవారం రోజు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో స్థానిక బిజెపి నేత కమలాపురం రాము ఔదార్యం చాటి వెంటనే ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఉదయం వనపర్తి నుండి తిప్పడంపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గంమధ్యలో అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న బిజెపి నాయకుడు రాము వెంటనే ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహించడం తరం మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణమ్మ సహాయ సహకారంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లుగా స్థానికులు తెలిపారు.



### భూ అక్రమాలపై చర్యలు

## తీసుకోవాలి కాంగ్రెస్ డిమాండ్



**ఆత్మకూర్ జులై 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో భూ అక్రమాలకు పాల్పడ్డ వారిపై సర్వేలు చేయించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కల్లుగీత పారిశ్రామిక విభాగం రాష్ట్ర చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని తహశీల్దార్ రాజు మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులను కలిసి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రాలు సమర్పించారు. గత ప్రభుత్వ హయంలో ప్రభుత్వ భూములను కబ్జాకు గురయ్యాయని ఈ విషయంపై గతంలో రెండు మార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి భూఅక్రమణకు పాల్పడ్డ వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ నియోజకవర్గం, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,కాంగ్రెస్ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు, మన వర్ధన్ రెడ్డి, వెంకటన్న, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పురుగుల మందు సేవించి

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ఇటిక్యాల జులై 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉదండాపురం గ్రామానికి చెందిన గొల్లనర్సింహులు (34) పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. పోలీసుల వివరాలు మేరకు మృతుడు గొల్లనర్సింహులు 2 సంవత్సరాలుగా కడుపునొప్పి , ఆయాసం, దగ్గు, ఫిట్స్ ఉండటం వలన అట్టి బాధను భరించలేక మంగళవారం సాయంత్రం పొలానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి పురుగుల మందు సేవించగా ఇదే విషయం కుటుంబ సభ్యులకు తెలపగా గ్రామంలో ఆర్ఎంపీ దగ్గర ప్రథమ చికిత్స అనంతరం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం పోలీసులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య పావని ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

## ప్రాణం మీదకు తెచ్చిన కుక్క పంచాయతీ...!

**బిజినేపల్లి,జులై 10 ప్రభాతవార్త :** అన్నదమ్ముల మధ్య ఉన్న విభేదాలు కుక్క పంచాయతీగా మారి ఒకరి ప్రాణం మీదకు తెచ్చిన సంఘటన బుధవారం వెలుగొండ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు కుందేళ్ళ మల్లయ్యకు నాగరాజు, బీరయ్య ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరి మధ్య గత కొంతకాలంగా పొలం వివాదం నడుస్తోంది. ఆదివారం రాత్రి కుందేళ్ళ నాగరాజు ఇంటి పక్కనే ఉంటున్న తన తండ్రి మల్లయ్యను పలకరించి ఇంటికి వస్తున్న క్రమంలో బీరయ్యపై నాగరాజుకు చెందిన పెంపుడు కుక్క కరిచేందుకు యత్నించింది. అప్రమత్తమైన బీరయ్య కుక్కపైకి రాయి విసిరి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. సంఘటన జరిగిన సమయంలో అక్కడే ఉన్న నాగరాజు తన కుక్కపైనే దాడి చేస్తావా అంటూ సోదరునిపై చేయి చేసుకున్నాడు. సోమవారం దాడి చేసిన సంఘటనలో నాగరాజుపై బీరయ్య ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేయడంతో మనస్థాపానికి గురైన నాగరాజు (35) బుధవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



## కేజీబీవీలో విద్యార్థినులకు టీడీ టీకాలు



కేజీబీవీలో విద్యార్థినులకు టీడీ టీకాలు వేస్తున్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

**భూత్పూర్, జూలై 10, ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో బుధవారం బాలికలకు కోరింత దగ్గు, గవదబిళ్లల వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సీహెచ్‌ఓ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంధి టీడీ టీకాలు వేశారు. కిశోరబాలికలకు గవదబిళ్లలు, కోరింత దగ్గు సోకకుండా టీడీ ఇన్‌జెక్షన్లు చాలా చక్కగా పనిచేస్తాయని సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఉపాధ్యాయురాలు సరోజ, ఆసుపత్రి ఎఎన్ఎం వెంకటనర్సమ్మతో పాటు ఇతర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై 10 ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏకలవ్య కళాశాలలో కమ్యూనిటీ పోలీసింగ్ విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సైబర్ నేరాళకు గురైతే 100కు సమాచారమివ్వాలని తెలిపారు. ప్రయాణాలు చేస్తున్న సమయంలో కూడా ఎవ్వరిని నమ్మవద్దని, ఎవరిపైనైన అనుమానాలు వస్తే వెంటనే సమాచారమివ్వాలన్నారు. అపరిచిత వ్యక్తుల మొబైల్ ద్వారా ఆశచూపి ఓటిపి సందేశాలు అడిగితే సమాచారమివ్వద్దని, సమాచారమిస్తే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అవుతాయని, అలాగే బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాస్కర్, చంద్రశేఖర్, రవి తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పర్వత్‌రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న పర్వత్‌రెడ్డి

**వెల్దండ, జూలై 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు మల్లెపల్లి పర్వత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పర్వత్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న పట్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లడమే కాకుండా కల్వకుర్తి ప్రజల చిరకాల అకాంక్ష అయిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వివిధ డిమాండ్లతో వినతి పత్రం అందించినట్లు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


## స్వయం ఉపాధి రంగాల్లో యువత రాణించాలి



శుద్ధనీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ జయప్రకాష్

**వెల్దండ, జూలై 10 ప్రభాతవార్త:** స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని యువత రాణించాలని మాజీ ఎంపీపీ జయప్రకాష్ అన్నారు. బొల్లంపల్లి గ్రామ పంచాయతీలోని అంకమోనికుంట గ్రామానికి చెందిన ఒర్సు నర్సింహ్మా ఏర్పాటు చేసిన శుద్ధనీటి వాటర్ ప్లాంట్‌ను మాజీ ఎంపీపీ జయప్రకాష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో యువతీ, యువకులు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని అందులో రాణించి ఆర్థికంగా ఎదగడంతో పాటుమరో 10మందికి స్వయంఉపాధి చూపించాలన్నారు. కార్యక్రమంలోరాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డితో పాటుతండా వాసులు తదితరులు ఉన్నారు.

## ఆర్టీసి సిబ్బందికి ఆరోగ్య సేవలు



చికిత్స కేంద్ర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్టీసీ అధికారులు

**బిజినపల్లి, జూలై 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఐదు ఆర్టీసి డిపోల ఉద్యోగులకు కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు పాలెం ఆర్టీసి బస్టాండ్‌లో చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రీజినల్ మేనేజర్ శైలజ తెలిపారు. నూతన డిస్పెన్సరీని యూనిట్లోల డాక్టర్‌తో పాటు, ల్యాబ్ టెక్నీషియన్, నర్సు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఆర్టీసి కార్మికులకు వైద్య పరీక్షలు, వైద్యం చేసేందుకు మహబూబ్‌నగర్‌తో పాటు హైదరాబాద్ పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకునే వారని ఇకపై ఆర్టీసి సిబ్బందికి స్థానికంగా సేవలు అందనున్నట్లు వివరించారు. కేంద్రాన్ని గురువారం జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను ఆర్టీసి అధికారులు, వేల్ఫేర్ బోర్డు మెంబర్స్, ఆర్టీసి ఉద్యోగులు పరిశీలించారు.

## ఎస్సై చంద్రశేఖర్‌కు ఘన సన్మానం

**భూత్పూర్, జూలై 10, ప్రభాతవార్త:** భూత్పూర్ నూతన పోలీస్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌ను బుధవారం భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎస్సై చంద్రశేఖర్‌ను శాలువతో సన్మానించారు. నవీన్ వెంట కాంగ్రెస్ నాయకులు బోరింగ్ నర్సింహులు, ధనుంజయ్, గడ్డం ఎల్లప్ప, బజార్ పరుశురాం, గడ్డం ముని, బాబు తదితరులున్నారు.



# రైతు భరోసాను బోల్తా కొట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

● బిఆర్ఎస్ నాయకులు



**మల్దకల్ జులై 10 ప్రభాతవార్త:** మల్దకల్ మండలం కుర్తి రావుల చెరువులో గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ నాయకుడు పటేల్ జనార్ధన్ రెడ్డి నివాసంలో టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ ఆత్మీయ కలయిక కార్యక్రమంలో భాగంగా పాత్రికేయుల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ స్పోర్ట్స్ చైర్మన్ డా. ఆంజనేయగౌడ్, బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు వారితో పాటుగా అలంపూర్ టిఆర్ఎస్ యువ నాయకులు ఆర్ కిశోర్, గద్వాల అలంపూర్ టిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంలో మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డా. ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రైతుల పట్ల ఎనలేని హామీలు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం కుర్చీలో కూర్చున్నాక రైతులకు ఇచ్చిన హామీలను మరిచిపోవడం జరిగిందన్నారు. నిజంగా రైతుల పట్ల చిత్తశుద్ధి గనుక ఉంటే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. నేడు రైతు భరోసా రైతులకు రోతనగా మిగిల్చిందన్నారు. ఎన్నికలలో రైతుబంధు పేరుతో ఒక్కో రైతుకు అకౌంట్లో 15000 వేలు వేస్తామని, రైతులను నమ్మించి నట్టేట ముంచి అధికారంలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి గనుక ఉంటే, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హెచ్చరించారు. నాటు టీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ద్వారా చెరువులకు నీళ్లు నింపి, రైతు కళ్లల్లో ఆనందం చూసిందన్నారు. కానీ నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు ఆరణ్య రోతనగా మిగిల్చిందన్నారు. అప్పటికి నడిగడ్డలో అటు అలంపూర్ ఇటు గద్వాల మండలాల్లో పర్యటిస్తూ, బిఆర్ఎస్ పార్టీ ఆలోచన విధానాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్తిగా ప్రజలకు భరోసాగా అండగా ఉంటుందని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగులను నమ్మించి అధికార కుర్చీలకు వచ్చి, నిరుద్యోగుల జీవితాల పట్ల, నట్టేట ముంచిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. అదే విధంగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ స్థాపించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపొందిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వెళ్లడం అంటే టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను మోసం చేయడమే అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఆదరించిన పార్టీ అన్నారు.

# మైనార్టీల అభివృద్ధికి రూ. 45 కోట్లు

● గత ప్రభుత్వంలో మైనార్టీలను పట్టించుకోలే ● కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ ఖాద్రి



మాట్లాడుతున్న సిరాజ్‌ఖాద్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 10 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికలలో మైనార్టీలకు ఇచ్చిన హామీ మేరకు 45 కోట్ల అభివృద్ధి పనుల కోసం పాలన అనుమతులు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ ఖాద్రి తెలిపారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి మైనార్టీల సంక్షేమానికి వరాలు గుప్పించారని వారు తెలిపారు. గత టిఆర్ఎస్ పాలనలో ఈ పట్టణంలో మైనార్టీల అభివృద్ధి కోసం ఒక్క పని కూడా చేయలేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పట్టణ మైనార్టీలకు ఎంతో మేలు చేశారని తెలిపారు. మైనార్టీల షాదీఖానా కోసం ఎకరం భూమిలో 25 కోట్ల రూపాయలు నిర్మాణానికి మంజూరు, ఉర్దూఘర్ నిర్మాణానికి 15 కోట్లు, మౌలాలి గుట్ట దగ్గర ఐదు ఎకరాలలో మైనార్టీల స్మశాన వాటికకు ఐదు కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రిని మైనార్టీలంతా రుణపడి ఉంటారని తెలిపారు. మొత్తం వివిధ పనులకు రూ. 45 కోట్లకు పాలన అనుమతులు ముఖ్యమంత్రి వెంటనే మంజూరు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఈ అనుమతులు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలను చేతల్లో చూపించిన తీరుకు నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కౌన్సిలర్ అజ్మత్ అలీ, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు ఫయాజ్, మున్నీర్, ఖాజాపాషా, ఉమర్, మోసిన్ పాల్గొన్నారు.

# అవినీతి జరిగితే నిరూపించాలి

- నాబార్డు అధికారుల ఆడిట్ ఎంబి చేశాకే గోదాం నిర్మాణం
- అసత్య ఆరోపణలు చేసిన వారిపై చట్టపరంగా ముందుకు వెళ్తాం
- ఫర్టిలైజర్ అవినీతిలో సీఈఓ యాదగిరి సస్పెండ్
- మీడియా సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న పాలెం సుదర్శన్‌గౌడ్

**జడ్చర్ల, జులై 10 ప్రభాతవార్త :** జడ్చర్లలోని నాగసాల వద్ద నాబార్డు రుణంతో చేపట్టిన గోదాం నిర్మాణంలో అవినీతి జరినట్లు నిరూపిస్తే తానే పూర్తి బాధ్యత వహిస్తానని జడ్చర్ల పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్‌గౌడ్ తెలిపారు. జడ్చర్ల పిఎసిఎస్ సీఈఓ యాదగిరిపై ఫర్టిలైజర్ పంపిణీలో రూ. 3.38 లక్షలు అవినీతి ఆరోపణలు జరిగిన నేపథ్యంలో అతనిని సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం జడ్చర్ల పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఈఓపై అవనీతి ఆరోపణల నేపథ్యంలో పాలక మండలి నిర్ణయం మేరకు సీఈఓను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. నాగసాల వద్ద నాబార్డు రుణంతో పాటు పిఎసిఎస్ వాటా కలిపి నాబార్డు అధికారుల ఆడిట్ చేసి ఎంబి రికార్డు అయిన తర్వాతే గోదాం నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. గోదాం నిర్మాణానికి సంబంధించి వివిధ వ్యక్తులు సంస్థల నుంచి తీసుకున్న రుణం తిరిగి చెల్లించామని పూర్తి వివరాలు తెలుసుకోకుండా ఇష్టారీతిగా ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని తేల్చి చెప్పారు. నాపై వ్యక్తిగతంగా సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**చిన్నంబావి, జులై 10 ప్రభాతవార్త:** కార్మికుల కోరికల దినం జులై 10 సందర్భంగా, చిన్నంబావి తహసిల్దార్‌కు కార్మికులంతా కలిసి 24 డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ, నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం, నిలుపుదల చేయాలి సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలన్నారు. కార్మికులందరికి వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 73 షెడ్యూల్ పరిశ్రమల జీఓలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలి, కనీస వేతనం అమలు చేయాలని, అంగన్‌వాడి, ఆశ, మధ్యాహ్న బోజనం, ఐకెపి, విఓఏ వైద్యారోగ్య రంగంతో పాటు వివిధ స్కీములలో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. జిఓ నంబర్ 5ని సవరించాలి, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు ఆంధ్రప్రదేశ్‌లో చెల్లిస్తున్నట్లుగా వారితో సమానంగా వేతనాలు ఇవ్వాలన్నారు. అలాగే ఈపీఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరిమానాలను తగ్గించడాన్ని ఉపసంహరించుకోవాలని, సంక్షోభంలో ఉన్న పవర్ లూమ్ చేనేత పరిశ్రమలను ఆదుకోవాలని కార్మికుల ఆత్మహత్యలను నివారించాలని, ఈపీఎఫ్ పెన్షన్‌దారులకు కనీస పెన్షన్ రూ. 9 వేలకు తగ్గకుండా చెల్లించాలని, భవన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్ఫేర్ కార్డులను రెన్యువల్ చేయాలి, కొత్తవారిని బోర్డులో నమోదు చేయాలని, హమాలీ రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. పరిశ్రమలను కార్మికులుగా గుర్తించాలని, పనికి తగ్గపారితోషికం ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బీడీ కార్మికులందరికి ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలని కోస్టా చట్టాన్ని రద్దు చేయాలని , సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు కొలిండియా వేతనాలు అమలు, ఆర్టీసి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు పూర్తి చేయాలని, విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఆర్టిజన్స్ అందర్ని అర్హతలను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలని తెలంగాణ మీ సేవ ఉద్యోగులకు జీఓ నం. 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్‌కు స్టాటుటరీ వర్కింగ్ రూల్స్‌ను రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గూడెం వెంకటేష్, గోవిందమ్మ, కృష్ణవేణి, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నేడు జడ్చర్లలో కృతజ్ఞత సభ

**జడ్చర్ల, జులై 10 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎంపిగా డికె అరుణ గెలుపొందిన తర్వాత మొదటిసారి జడ్చర్ల నియోజకవర్గానికి రానున్న నేపథ్యంలో కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. జడ్చర్లలోని ప్రేమ్‌రంగా గార్డెన్‌లో నిర్వహించే కృతజ్ఞత సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అన్ని గ్రామాల ముఖ్య నాయకులుఅందరు మధ్యాహ్నం 2 గం.లకు ఎఎస్‌ఆర్ గార్డెన్ నుండి విజయోత్సవ ర్యాలీ నేతాజీ చౌక్ చేరు కొని అక్కడి నుండి ప్రేమ్‌రంగా గార్డెన్ 2.30 సమయంలో చేరుకోవాలని తెలిపారు. కృతజ్ఞతా సభను విజయవంతం చేయాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుసాహితీరెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి కోరారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

**మక్తల్ టౌన్, జులై 10 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేయడంతో స్థానిక మక్తల్ ప్రాంతానికి చెందిన అడ్వకేట్లు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. మక్తల్‌లో అంబేద్కర్ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్‌లో కోర్టు ఏర్పాటు కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని అడ్వకేట్ల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేకు కలిసి ప్రత్యేక అభినందన తెలియజేసి సన్మానిస్తామని వారు తెలిపారు.

## అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్‌ల ధర్నా

### గోపాల్ పేట తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేత




**గోపాల్‌పేట జులై 10 ప్రభాతవార్త :** గోపాల్‌పేట మండల కేంద్రంలో సిఐటియు గోపాల్‌పేట మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల కోర్కెల దినం విజయవంతంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలు, ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు గోపాల్పేట మండల నాయకులు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి సుమతి, విజయ, ఆశా వర్కర్స్ యూనియన్ గోపాల్పేట పి. హెచ్.సి అధ్యక్షులు అరుణ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌లను రద్దు చేయాలని, అంగన్వాడీ, ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకెపి విఓఏ లు తదితర స్కీముల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ కార్మికులుగా గుర్తించి, కార్మిక చట్టాలు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు టీచర్‌కు, హెల్పర్ కు లక్ష రూపాయలు ఇవ్వాలని, ఆశ వర్కర్లకు వ్యతిరేకంగా ఉన్న పరీక్ష రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని, శ్రావణపల్లి బొగ్గు బ్లాకు వేలం వేయరాదని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికులకు కనీసం 26,000 ఇవ్వాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమానం పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు చిట్టెమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు అలివేల, లత తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### డిమాండ్స్ డే సందర్భంగా తహసీల్దార్‌కు వినతి అందజేసిన సిఐటియు నాయకులు



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

**జడ్చర్ల, జులై 10 ప్రభాతవార్త:** కేంద్ర బిజెపి ప్రభుత్వాలు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ సత్యనారాయణరెడ్డికి అందజేశారు. కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా జడ్చర్ల స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, ఆకుల వెంకటేష్, భాగికృష్ణయ్య మాట్లాడారు. 73 షెడ్యూల్ పరిశ్రమలు జిఓలను సవరించి సుప్రీంకోర్టు ప్రకారం జరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని, ఆశ, మున్సిపల్, మధ్యాహ్న భోజనం, గ్రామ పంచాయతీ అంగన్‌వాడి, స్కూల్ స్వీపర్లు, మిషన్ భగీరథ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మీసేవ కేంద్రాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు జిఓ నం 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేట్ వ్యక్తులకుదారాదత్తం చేయకూడదని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రష్యాబేగం, ఎండి మున్న, సరోజ, రాజ్యలక్ష్మి, అంజమ్మ, కృష్ణ, చిట్యాల శ్రీనివాస్, విజయ్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు అంగన్వాడీ, ఆశ వర్కర్ల వినతి




రేవల్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు

**రేవల్లి జులై10 ప్రభాతవార్త:** రేవల్లి మండల కేంద్రంలోని సిఐటియు రేవల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు కొర్కెల దినాన్ని ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అరుణ, సునంద, మునిత, శ్యామల మాట్లాడుతూ ఆశ వర్కర్లకు నష్టం కలిగించు పరీక్షలు రద్దు చేయాలని, అంగన్వాడీ టీచర్లకు రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడీలు ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు ఐకెపి విఓఏ లు తదితర స్కీం వర్కర్లు అందరినీ కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి గ్రామ హెల్త్ సెంటర్‌ను పునరుద్ధరించండి



వైద్యాధికారికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**బాలానగర్, జులై 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్‌ను తిరిగి పునరుద్ధరించాలని బాలానగర్ వైద్య అధికారి లలితకు వినతి పత్రం అందజేసినట్లు తిరుమలగిరి గ్రామస్తులు తెలిపారు. గతంలో ప్రభుత్వం తిరుమలగిరి గ్రామానికి హెల్త్ సెంటర్ మంజూరు చేయడం జరిగిందని అయితే అనివార్య కారణాల వల్ల ఆ హెల్త్ సెంటర్‌ను ఈద్గన్‌పల్లి గ్రామానికి మార్చడం జరిగిందని పేర్కొన్నారు. అయితే అక్కడి సెంటర్‌ను కూడా రాజాపూర్ మండల కేంద్రంలోని హెల్త్ సెంటర్‌కు అటాచ్ చేయడం కోసం ప్రకటన చేస్తున్నారని వారి దృష్టికి వచ్చినట్లు వెల్లడించారు. అయితే తిరుమలగిరి గ్రామంలో జనాభా దృష్ట్యా హెల్త్ సెంటర్ను పునరుద్ధరించి, గ్రామస్తుల ఆరోగ్యానికి సహకరించాలని సూచించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు మోహన్‌నాయక్, హనుమంతు నాయక్, శ్రీనాథ్ నాయక్, తిరుమలయ్య, దీప్లానాయక్, బిచ్చనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఏఎంఓ

### ప్రార్థనకు ఆలస్యంగా వచ్చిన ఇద్దరికీ హాఫ్‌డే లీవ్ వేయాలని సూచించిన దూకుడు శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 10 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల మార్కెట్‌లైన్‌లో ప్రార్థన సమయంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దూకుడు శ్రీనివాస్ పరిశీలించారు. జయ జయహే తెలంగాణ గీతం విద్యార్థులందరిని నేర్చుకోవాల్సిందిగా సూచించారు. తదుపరి పాఠశాలలో విద్యార్థుల అటెండెన్స్ వారియొక్క సామర్థ్యాలను పరిశీలించారు. ఉర్దూ విద్యార్థుల నమోదు తక్కువగా ఉండడాన్ని గమనించి ఆరా విద్యార్థుల యొక్క సంఖ్య పెంచుకోవడానికి సిబ్బంది మొత్తం ప్రయత్నించాలని సూచించారు. భవనం లేని ఈ పాఠశాల కోసం జిల్లా కలెక్టర్, డీఈఓ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారని త్వరలోనే నిర్మాణ పనులను చేపట్టే కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. పాఠశాల ప్రార్థనకు ఆలస్యంగా వచ్చిన ఉపాధ్యాయినీలకు సగంపూట సెలవు వేయాలని ఇంఛార్జి ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు.

## కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

**కల్వకుర్తిటౌన్, జులై 10 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని బిల్డింగ్ మరియు కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివ రాములు హెచ్చరించారు. బుధవారం దేశ వ్యాప్తంగా కార్మికులు చేపట్టిన డిమాండ్స్‌లోభాగంగా కల్వకుర్తిఆర్డీఓ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్ర మానికి హాజరై మాట్లాడారు. ముందుగా కేంద్ర ప్రభుత్వ పథకాల్లో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనపథకం కార్మికులు, ఐకేపీ వీఓఎలు, పశుమిత్ర, గ్రామ పంచాయతీ, మున్సిపల్, భవన నిర్మాణ కార్మికులు, హమలీ తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ప్రద ర్శన నిర్వహించి ధర్నా నిర్వహించి ఆర్డీఓకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఆయాసంఘాల నాయకులుజయమ్మ, అరుణమ్మ, అలివేల, రామస్వామి, అంజయ్య, యాదయ్య, రాజు, స్వప్న, చంద్రకళ, సుమతమ్మ ఉన్నారు.

